క్లుప్తంగా

సీపీఎం నిరసన ప్రదర్శన



నెల్లూరు(వీఆర్సీసెంటర్): దేశంలో పెరిగిన ఇంధన, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. నగరంలోని 54వ డివిజన్ జనార్దన్‌రెడ్డికాలనీ సెంటర్‌లో సీపీఎం నాయకులు శనివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 4న ఉదయం 10 గంటలకు నగరంలోని వీఆర్సీ మైదానం నుంచి భారీ ర్యాలీతో కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు తెలిపారు. సీపీఎం జిల్లా, నగర కమిటీ నాయకులు నాగేశ్వరరావు, మూలం ప్రసాద్, జాఫర్, కామిల, బాబు, షమీముల్లా, వెంకటేశ్వర్లు, భాగ్యమ్మ, అల్లాభక్షు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎఫ్‌సీకు శంకుస్థాపన



నెల్లూరు(సెంట్రల్): సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని కాకుటూరులో కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ) నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా ఆదివారం శంకుస్థాపన చేయనున్నట్లు వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధినేత వసంతలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె నెల్లూరులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎఫ్‌సీలో మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడే శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

6 నుంచి ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర సదస్సు



నెల్లూరు (టౌన్): నగరంలోని కేఏసీ జూనియర్ కళాశాలలో రెవల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్‌ఎస్‌యూ) రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ గుంటూరులోని అంబేడ్కర్ భవన్‌లో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సదస్సులోజాతీయ విద్యా విధానం, విద్యా రంగంలో వస్తున్న మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలకు అనుగుణంగా తీసుకునే నిర్ణయాలతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. నగర అధ్యక్షుడు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య ఎల్–1 ప్రయోగం విజయవంతంపై హర్షం



నెల్లూరు(దర్గామిట్ట): షార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆదిత్య ఎల్–1 ప్రయోగం విజయవంతం కావడంపై ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆదిత్య ఎల్–1 విజయవంతంతో అంతరిక్ష రంగంలో భారత్ మరో మైలురాయిని అందుకుందన్నారు. ఇటీవల చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్‌ను విజయవంతంగా దింపి అంతరిక్ష పరిశోధనలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన మన శాస్త్రవేత్తలు నేడు ఆదిత్య ఎల్–1 ప్రయోగాన్ని విజయవంతం చేయడాన్ని ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయని పేర్కొన్నారు. అంతరిక్ష ప్రయోగాల విజయవంతంలో ముఖ్యపాత్ర పోషించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన అభినందలు తెలిపారు.

చేనేత కార్మికుడికి ఆర్థిక సాయం



నెల్లూరు(మినీబైపాస్): కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న దగదర్తి మండలం చెన్నూరు పంచాయతీ తిమ్మారెడ్డిపాళేనికి చెందిన చేనేత కార్మికుడు వద్ది సుబ్బారావుకు చేనేత ఐక్య కార్యాచరణ జిల్లా కమిటీ సభ్యులు చేయూనందించారు. శనివారం నెల్లూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చేనేత కార్మికుడ్ని పరామర్శించి రూ.6వేలు ఆర్థిక సాయం అందజేశారు. కమిటీ సభ్యులు నందం అశ్వత్థామ, బుధవరపు బాలాజీ, రామనాథ రాజశేఖర్, సోమగోపాల్, ఆశం సురేష్, జొన్నాదుల వేణుగోపాల్, మార్కాపురం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వైఎస్సార్ చిరస్మరణీయుడు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): దివంగత సీఎం వైఎస్సార్ చిరస్మరణీయుడని డిప్యూటీ మేయర్ ఖలీల్‌అహ్మద్ పేర్కొన్నారు. దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గ కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పాలనతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. వైఎస్సార్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. కార్పొరేటర్ వేలూరు మహేష్ మాట్లాడుతూ సంక్షేమ పాలనతో వైఎస్సార్ పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారన్నారు. ఆయన మరణించి 14 ఏళ్లు గడిచినా నేటికి ప్రజలు మరిచిపోలేకున్నారన్నారు. వైఎస్సార్ బాటలోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో పది అడుగులు ముందుకేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల సంక్షేమానికి పాటు పడుతున్నారన్నారు. జగనన్న వంటి ముఖ్యమంత్రి దొరకడం రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. అలాంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు ప్రజలు అండగా నిలవాలని కోరారు. జంగమ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వావలేటి ప్రసన్న, ఏపీ ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి హంజాహుస్సేనీ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ మీరామొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భవన్‌లో..

నెల్లూరు(దర్గామిట్ట): నగరంలోని జేమ్స్ గార్డెన్స్‌లో ని జగనన్న భవన్‌లో నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో దివంగత సీఎం వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్సార్ సంక్షేమ పాలనతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.



జగనన్న భవన్‌లో నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ పీ రూప్‌కుమార్

ఆయన బాటలోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో నాలుగు అడుగులు ముందుకు వేసి కులమతరాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తామని, ఆయన చూపిన బాటలోనే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలందరం ప్రయాణం చేస్తామన్నారు. మూలస్థానేశ్వరాలయం చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కలికి శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్లు దామవరపు రాజశేఖర్, ఎస్సార్ ఇంతియాజ్, గోగుల నాగరాజు, మైనార్టీ నాయకులు ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ మున్వర్, షేక్ హాజీ, ఎస్సార్ ఇలియాజ్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

నెల్లూరు రూరల్: వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచనలతో రూరల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కరెంటాఫీసు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు నివాళులర్పించారు. చింతారెడ్డిపాళెంలోని వైఎస్సార్ విగ్రహానికి ఏఎంసీ మాజీ చైర్మన్ ఏసునాయుడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. గుడిపల్లిపాడులోని వైఎస్సార్ విగ్రహం వద్ద కార్పొరేటర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

మరపురాని మహానేత వైఎస్సార్

నెల్లూరు (లీగల్): మరుపురాని మహానేత వైఎస్సార్



కరెంటాఫీసు సెంటర్‌లో..

అని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జి రోజారెడ్డి పేర్కొన్నారు.వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో దివంగత సీఎం వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లోని 150 మంది విద్యార్థులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, పండ్ల జ్యూస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దన సుబ్బారెడ్డి, దన్నాల్ రమేష్, నావూరు శ్రీధర్, రాజేంద్రప్రసాద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని 53వ డివిజన్, వెంటేశ్వరపురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 700 మంది పేదలకు అన్నదానం చేశారు. వెంకటేశ్వరపురం, గాంధీ గిరిజన కాలనీకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

- జనార్దన్‌రెడ్డి కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి స్థానిక నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. స్థానిక కార్పొరేటర్ సఫియాబేగం, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు జమీర్‌అహ్మద్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని గాంధీబొమ్మ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బాలసుధాకర్ నేతృత్వంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



గాంధీబొమ్మ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు



వెంకటేశ్వరపురంలో అన్నదానం



గుడిపల్లిపాడులో..

ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్‌బాబు, ఫయాజ్, నసీమా, రిజ్వాన, మహేష్, మోహన్ పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో..



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



చింతారెడ్డిపాళెంలో..



జనార్దన్‌రెడ్డి కాలనీలో..

నరసింహకొండపై విశేష పూజలు



నెల్లూరు రూరల్: నరసింహకొండపై కొలువైన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ సంప్రోక్షణ ఉత్సవాల్లో భాగంగా శనివారం నరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవారికి విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆగమ శాస్త్రానుసారం పూజలు చేశారు. ఆలయ చైర్మన్ సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ



నెల్లూరు(బృందావనం): సామాజిక సేవలో భాగంగా కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు కేతా సుబ్బారావు నిరుపేద మహిళలకు శనివారం చీరలు పంపిణీ చేశారు. నగరంలోని స్వతంత్రపార్కులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేతా సుబ్బారావు సామాజిక, కళా సేవలను కొనియాడారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని సరస్వతీ నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని క్రాంతినగర్ విద్యుత్ ఫీడర్‌లో స్కాడా పనులు చేపడుతున్న కారణంగా ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని నెల్లూరు టౌన్ ఈఈ సోమశేఖర్‌రెడ్డి శనివారం తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని క్రాంతి నగర్, సరస్వతీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మాదిగల సమస్యలపై అలుపెరగని పోరాటం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): తన తుది శ్వాస ఉన్నంత వరకు మాదిగల సమస్యలపై అలుపెరగని పోరాటం సాగిస్తానని సీమాంధ్ర ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ పేర్కొన్నారు. నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో రాజకీయ పార్టీల దళిత నాయకుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో పాటు జిల్లాలోని మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సాగిస్తున్న పోరాటాల్లో గత 25 ఏళ్లుగా తనకు అండగా ఉన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన్ని పలువురు అభినందించి గజమాలతో సత్కరించారు. ఎస్సీ, ఎస్టీ సేవా సమితి అధ్యక్షుడు కాకి శ్రీనివాసులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ,



పందింటి సుబ్బయ్యకు సత్కారం

మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర నేతలు రాఘవేంద్ర, విజయ్‌కుమార్, బద్దెపూడి రవీంద్ర, కృష్ణ, శ్రీనివాసులు, సుబ్బారావు, హరి, వెంకటరమణయ్య, రఘు, వెంకట్రావు, నాగయ్య, రియాజ్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో వసతులు కల్పించండి

నెల్లూరు సిటీ: నగరపాలక సంస్థ పరిధిలోని 34వ డివిజన్, ఆనం వెంకటరెడ్డినగర్ ప్రాంతంలోని శ్మశానవాటికలో గ్రౌండ్ లెవలింగ్ చేపట్టి అవసరమైన వసతులు కల్పించాలని కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన అధికారులతో కలిసి నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. పాదలకూరురోడ్డులోని శ్మశాన వాటికను పరిశీలించి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. హరినాథపురంలోని ఖాళీ స్థలాలను పరిశీలించి పార్కుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. 4వ డివిజన్, జాకీర్‌హుస్సేన్‌నగర్‌లోని పాఠశాల భవనాన్ని పరిశీ



ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ వికాస్ మర్మత్

లించి అవసరమైన నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.

నేత్రదానంపై అవగాహన అవసరం

నెల్లూరు రూరల్: నేత్రదానంపై సమాజంలో అవగాహన ఎంతో అవసరమని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ శర్వాణి పేర్కొన్నారు. రూరల్ పరిధిలోని బుజబుజనెల్లూరులోని ఓ ప్రైవేట్ స్కూలులో అంధత్వ నివారణ సంస్థ, పీఎంపీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా అంధత్వ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వాటి నివారణకు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. పీఎంపీ అసోసియేషన్ గౌరవా



మాట్లాడుతున్న డాక్టర్ శర్వాణి

ధ్యక్షుడు జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

గణేశ నిమజ్జన ఘాట్ల పరిశీలన

నెల్లూరు(బృందావనం): నగరంలోని ఇరుకళల పరమేశ్వరి ఆలయం వద్ద నెల్లూరు చెరువు, రంగనాయకులపేటలోని పెన్నా బ్యారేజ్ వద్ద గణేశ నిమజ్జన ఘాట్లను విక్రమ సింహపురి గణేశ ఉత్సవ సమితి శనివారం పరిశీలించింది. ఈ నెల 19 నుంచి వినాయక చవితి ఉత్సవాలు జరుగనున్నాయని తెలిపారు. అనంతరం గణేశ నిమజ్జనోత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. నెల్లూరు చెరువులోని ఘాట్ వద్ద గుర్రపు డెక్క అధికంగా ఉందన్నారు. పెన్నా బ్యారేజీ వద్ద పారిశుద్ధ్యం లోపించిందన్నారు. రెండు ఘాట్‌లను నగర పాలక సంస్థ కమిషనర్ పరిశీలించి ప్రత్యేక కార్యాచరణతో ఏర్పాట్లు చేయాలని కోరారు. విక్రమ సింహపురి గణేశ ఉత్సవ సమితి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పిట్టి సత్యనాగేశ్వరరావు, పీ సురేంద్రరెడ్డి,



నెల్లూరు చెరువు వద్ద ఘాట్‌ను పరిశీలిస్తున్న గణేశ ఉత్సవ సమితి

కోశాధికారి ఏవీఆర్ మోహన్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

'నారాయణ'లో గుండె వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు



నెల్లూరు(సెంట్రల్): నారాయణ వైద్యశాలలో గుండె వ్యాధులకు ఎలక్ట్రోఫిజియాలజీ, రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ చికిత్సలు నిర్వహిస్తున్నట్లు ఆ ఆస్పత్రి కార్డియాలజిస్టులు తిలక్‌కుమార్‌రెడ్డి, ఎస్ రామ్‌కుమార్ పేర్కొన్నారు. నారాయణ వైద్యశాలలో శనివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. సంగం ప్రాంతానికి చెందిన 60 ఏళ్ల రమణమ్మ, కావలికి చెందిన 40 ఏళ్ల సతీష్ బాల్యం నుంచి గుండె సమస్యలతో బాధ పడుతుండగా ఎలక్ట్రోఫిజియాలజీ చికిత్స ద్వారా చికిత్స అందించినట్లు వివరించారు. ఈ సమావేశంలో భరత్‌రెడ్డి, అరుణ్‌కాంత్, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీచ రాజకీయాలు మానుకోవాలి

నెల్లూరు(బృందావనం): నీచ రాజకీయాల కోసం ఆలయాలను వాడుకుని భక్తుల మనోభావాలను దెబ్బతీయడం టీడీపీ నాయకులకు తగదని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి, మహిళా భక్తులు సింధు, సులోచన, కామాక్షమ్మ, స్థానిక పెద్దలు రమణయ్య అన్నారు. శనివారం వారు నగరంలోని పోస్టల్ కాలనీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాజరాజేశ్వరీదేవి ఆలయంలో భక్తులపై 28వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి మదన్ మోహన్‌రెడ్డి అనుచితంగా ప్రవర్తించారని గత నెల 28న ఎల్లో మీడియాలో అసత్య కథనం ప్రసారం చేయడాన్ని ఖండించారు. రెండు నెలల క్రితం శాకంబరి అలంకారంలోని అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో తోపులాట చోటు చేసుకుందన్నారు. ఆ సమయంలో క్యూలో చిక్కుకుపోయిన చిన్నారిని భక్తులను తప్పించి మదన్ మోహన్‌రెడ్డి కాపాడారని తెలిపారు. అయితే ఎల్లో మీడియా చిన్నారిని కాపాడిన దృశ్యాలను తొలగించి మహిళా భక్తులపై గత నెల 25న వరలక్ష్మీవ్రతం నాడు అనుచితంగా ప్రవర్తించినట్లుగా అసత్య కథనం ప్రసారం చేసిందన్నారు. ఇందులో స్థానిక డివిజన్ టీడీపీ నాయకులు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. మహిళలను నీచ రాజకీయాలకు వాడుకుంటే టీడీపీకి తగిన గుణపాఠం తప్పదన్నారు. మళ్లీ మళ్లీ అసత్య కథనాలను ప్రసారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికలకు సిద్ధం

నెల్లూరు(మినీబైపాస్): రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ అధ్యక్షుడు కురులు మల్లికార్జున పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టనున్నామని తెలిపారు.

సచివాలయాల్లో తనిఖీలు

నెల్లూరు సిటీ: వార్డు సచివాలయాల్లో ఎటువంటి అర్జీలు పెండింగ్‌లో ఉన్నా చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ కమిషనర్ వికాస్‌మర్మత్ సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. నగరంలోని 13వ డివిజన్‌లోని 1,3 వార్డు సచివాలయాలను శనివారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, పెండింగ్ అర్జీలు, స్పందన రిజిష్టర్లను పరిశీలించారు. అర్జీలను నిర్దేశించి గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్‌డీజీ సర్వే, భూహక్కు సర్వే, ఏపీ సేవా పోర్టల్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 3వ డివిజన్ కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని, అదనపు కమిషనర్ శర్మద, తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతున్న కమిషనర్ వికాస్ మర్మత్

ముగిసిన రాఘవేంద్రుడి ఆరాధన ఉత్సవాలు



రాఘవేంద్రస్వామి నగరోత్సవం

నెల్లూరు(బృందావనం): నగరంలోని మండపాలవీధిలోని రాఘవేంద్రస్వామి మఠంలో మూడ్రోజులుగా జరుగుతున్న ఆరాధన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు ఉత్తర ఆరాధనలో భాగంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సుప్రభాత సేవ, శ్రీహరి వాయుస్థితి పారాయణం, అలంకార సేవ, పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, హస్తోదకం, సుదర్శన, ధన్వంతరి హోమాలు విశేషంగా నిర్వహించారు. సాయంత్రం పల్లకిసేవ జరిపారు. అనంతరం రాఘవేంద్రస్వామి నగరోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. వ్యాసరాజ మఠం వద్ద మేనేజర్ తడకపల్లి రవీంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. వేద పండితులను శాలువాలతో సత్కరించారు. గురురాఘవేంద్రస్వామి మఠం మేనేజింగ్ ట్రస్టీ నందగిరి వెంకట గురుచరణ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సింహపురి మధ్వసంఘం అధ్యక్షుడు దేవరసు ప్రవీణ్, కంభాలూరు వ్యాసపీఠం నిర్వాహకులు కంభాలూరు శ్రీధరాచార్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిశంకర ధ్యాన మందిర వార్షికోత్సవం

నెల్లూరు(బృందావనం): గాంధీనగర్‌లోని చక్రాలవారి ట్రస్ట్‌కు చెందిన ఆదిశంకర ధ్యాన మందిరం వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లవరపు లక్ష్మీనరసింహారావు, తంగిరాల వెంకట శ్రీకాంత్‌శర్మ, ఆలూరు శిరోమణిశర్మ శంకర సాహిత్యంలో అద్వైత వైభవం, శివానందలహరి, సౌందర్య లహరి శ్లోకాలను గానం చేస్తూ అద్వైత భావాలను వివరించారు. అనంతరం వారిని ట్రస్ట్ నిర్వాహకులు చక్రాల వేంకట లక్ష్మీనరసింహం, ఆనందకుమార్ సత్కరించారు. బ్రాహ్మణ సంఘాల నేతలు ఉదయగిరి వెంకటశేషాచా



ఆలూరు శిరోమణిశర్మకు సత్కారం

ర్యులు, రామాయణం మణిశంకర్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

సింహపురిలో 'లింబో' సినిమా షూటింగ్ సందడి

నెల్లూరు(బృందావనం): ఎస్‌వీఎస్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న లేడీ ఓరియెంటెడ్ సందేశాత్మక చిత్రం 'లింబో' సినిమా షూటింగ్‌ను శనివారం ప్రారంభించారు. నగరంలోని శోధన్‌నగర్, కొండాయపాళెం పరిసరాల్లో షూటింగ్ జరిపారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీరామరాజు, డాక్టర్ కేపీ డానీలు క్లాప్ కొట్టారు. ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు సుప్రవీణ కెమెరా స్విచ్చాన్ చేశారు. నటీనటులు మురళీమోహన్‌రాజు, రూపరెడ్డి, కోసూరు రత్నం, సుబ్బారెడ్డి, కృష్ణ, రాజారెడ్డి, సుఫియా పర్వేజ్,



శ్రీధర్, కెమెరామెన్ వడ్డె వెంకటేష్, నిర్మాత కోడూరు శైలజ, అసిస్టెంట్ డైరెక్టర్స్ అబ్దుల్‌రషీద్, మోహన్‌రావు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.